ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దివ్యాంగులను జాలీతో కాకుండా గౌరవంగా, ఇతరులతో సమానంగా చూసినప్పుడే సమాజం అర్ధవంతమైన అభివృద్ధి చెందుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో 262 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొద్ది సేపటి క్రితం శంకుస్థాపన చేశారు.

3. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది బడా వ్యాపారులకే తప్పా సామాన్యులకు ప్రయోజనకరంగా లేదని అన్నారు.

4. రాష్ట్రంలో భూ సమస్యలను జనవరి నెలాఖరు కల్లా పరిష్కరిస్తామని , ఈ మేరకు అవసరమైన ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

**రాష్ట్రపతి**

దివ్యాంగులను జాలితో కాకుండా గౌరవంగా ఇతరులతో సమానంగా చూసినప్పుడే సమాజం అర్ధవంతమైన అభివృద్ధి చెందుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. దివ్యాంగుల

దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగుల సాధికారత కోసం కృషి చేసిన వారికి, సంస్థలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... వారి అద్భుతమైన విజయాలు అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. 2012 పారా ఒలంపిక్స్ లో భారత్ ఒకే ఒక పతకాన్ని సాధించగా, 2024 పారా ఒలంపిక్స్ లో 29 పతకాలను గెలుచుకోవడం మన దేశ పారా అథ్లెట్ల పురోగతిని ప్రదర్శిస్తుందని అన్నారు.

బైట్ ... రాష్ట్రపతి

ఎన్.ఎస్.డి

**రేవంత్ టూర్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, మరో 40 వేల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హుస్నాబాద్ లో 262 కోట్ల రూపాయల పైచిలుకు నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కోసమే పని చేస్తోందని, ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని అన్నారు. వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ తొలి స్థానాన్ని సాధించిందన్నారు.

బైట్ ... రేవంత్ రెడ్డి

హుస్నాబాద్ నుండి హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సు ను  ముఖ్యమంత్రి ఈ సందర్భంగా  జెండా ఊపి ప్రారంభిం చారు.  ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ సహా పలువురు మంత్రులు పాల్గొన్నారు.

**పీటీసీ - సిద్దిపేట**

**ఆహ్వానం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ప్రధా నమంత్రి నరేంద్రమోదీని ఈ ఉదయం న్యూఢిల్లీలో కలిశారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8 , 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 'కు ప్రధాన మంత్రి నరేంద్రమోదీని ఆహ్వానించారు. అంతకుముందు కేంద్ర ఐటీ , సమాచార, ప్రసార, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ , కేంద్ర గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ తో కూడా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని కేంద్ర మంత్రులను వారు ఆహ్వానించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధిని కూడా ముఖ్యమంత్రి కలిసి ఈ వేడుకలకు ఆహ్వానిం చారు. కాగా, నిన్న రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానించారు.

**జీఎస్**

**ముట్టడీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవీ , దేవతలను అవమానించేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, బీజేపీ నాయకులు హైదరాబాద్ లో నిరసన చేపట్టాయి. కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ , బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి నాయకత్వంలో బిజెవైఎం , మహిళా మోర్చా కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరగా, పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేశారు.

జీఎస్

**పార్క్**

వరంగల్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రధానమంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ రీజియన్ అండ్ ఎప్పరెల్ (పీఎంమిత్ర) పార్క్ లో 3 వేల 862 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని కేంద్ర జౌళిశాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా తెలిపారు. దీనివల్ల 24 వేల 400 ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు.

**జీఎస్**

**కమిటీ**

ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామ రాజు జిల్లా, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన కాల్పుల ఘటనలో వాస్తవాలు తెలుసుకునేందుకు ఘటన స్థలానికి వెళ్తున్నట్లు అఖిల భారత యూనివర్శిటి విద్యార్థుల నిజ నిర్ధారణ బృందం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పలువురు బాధిత కుటుంబాలను, ఆంధ్రప్రదేశ్ ఇంటలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ మహేష్ చంద్ర లడ్హాను కూడా కలవనున్నట్లు పేర్కొంది.

MSM

**కిషన్ రెడ్డి**

తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల రుణాలతో అప్పుల కుప్పగా మార్చార ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంద ని, అందుకోసం భూములను అమ్ముకోవాలని ప్రయత్నిస్తోంద ని ఆరోపించారు.

**బైట్ ... కిషన్ రెడ్డి**

ఇదే విధంగా 2013లో HMDA మాస్టర్ ప్లాన్ రూపొందించార ని, ఇది రైతులకు శాపంగా మారిందని కేంద్ర మంత్రి ప్రస్తావించారు.

**జీఎస్**

**పొంగులేటి**

రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో జనవరి నెలాఖరు కల్లా పరిష్కరిస్తామని, ఆ తర్వాత ట్రిబ్యునల్స్ ను ఏర్పాటు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. ఈరోజు సచివాలయంలోవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రెండు నెలల్లో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన

సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాలులోకి తీసుకువస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా సరిహద్దులు, భూదార్ నంబర్ల కేటాయింపు పూర్తి చేశామని, మిలిగిన అన్ని గ్రామాల్లో రెండవ విడత కింద సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు.

**జీఎస్**

**దివ్యాంగుల దినోత్సవం జిల్లాలు**

ఈరోజు దేశ వ్యాప్తంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవా న్ని జరుపుకుంటున్నారు. రాష్ట్రంలోని అన్ని జిలాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ లో జరిగిన కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.

**అడ్లూరి లక్ష్మణ్............... బైట్**

కాగా, నల్గొండ జిల్లాలో దివ్యాంగుల క్రీడా పోటీల ముగింపు వేడుకల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి , రాజన్న సిరిసిల్ల జిల్లా లో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోతి, యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు సహా పలువురు అధికారులు, మహబూబాబాద్ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పాల్గొన్నారు.

జనగామ జిల్లాలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కోదండ రామారావు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ హాజరయ్యారు.

పిటిసి/నల్గొండ, సిరిసిల్ల, యాదాద్రీ, మహబూబాబాద్, కరీంనగర్, ములుగు, జనగామ